## మాజీ సీఎం కేసీఆర్‌ను కలిసిన బీఆర్ఎస్ నాయకుడు

రామన్నపేట, జనవరి 8 : బీఆర్ఎస్ అధినేత, రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను బీఆర్ఎస్ జిల్లా నాయకుడు కన్నెబోయిన బలరాం ఎర్రవల్లిలోని ఆయన ఫామ్ హౌజ్‌లో బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి ఆశీస్సులు తీసుకున్నారు. పార్టీ కోసం కష్టపడి పనిచేయాలని కేసీఆర్ సూచించినట్లు బలరాం పేర్కొన్నారు.



మాజీ సీఎం కేసీఆర్‌తో బీఆర్ఎస్ జిల్లా నాయకుడు కన్నెబోయిన బలరాం



ఆరుట్ల రామచంద్రారెడ్డి, కమలాదేవి దంపతుల చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ప్రభుత్వ విప్, బీర్ల అయిలయ్య, ప్రభుత్వ మాజీ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి, మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు, మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్‌రెడ్డి

## 'ఆరుట్ల పోరాటాలు చిరస్మరణీయం'

ఆలేరు టౌన్, జనవరి 8 : తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో ఆరుట్ల రామచంద్రారెడ్డి, కమలాదేవి దంపతుల పోరాటాలు చిరస్మరణీయమని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి, మునుగోడు మాజీ ఎమ్మెల్యే, సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పల్లా వెంకట్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని జడ్పీహెచ్ఎస్ క్రీడా మైదానంలో బుధవారం ఏర్పాటు చేసిన ఆరుట్ల దంపతుల స్మారక క్రీడల ప్రారంభోత్సవంలో వారు పాల్గొని మాట్లాడారు. రజాకారులు ప్రజలను పెట్టే బాధాలను చూసి చలించిపోయి, ఆనాడు తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట ఉద్యమాన్ని ఆరుట్ల దంపతులు కొనసాగించారని చెప్పారు. కమలాదేవిని 11 ఏండ్లకే రామచంద్రారెడ్డి పెళ్లి చేసుకొని ఒక చేతిలో పెన్ను, మరో చేతిలో గన్ను పట్టుకొని నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటాలు చేశారని గుర్తు చేశారు.

సందర్భంగా మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, పేద ప్రజల బానిసత్వ విముక్తి కోసం పోరాటాలు చేసిన నాయకులు ఆరుట్ల దంపతులని కొనియాడారు. కార్యక్రమంలో ఆరుట్ల ఫౌండేషన్ చైర్మన్ సుశీల, కుమారుడు శ్రీకాంత్‌రెడ్డి, డీఈఓ సత్యనారాయణ, ఎంఈఓ ఎర్ర లక్ష్మి, హెచ్ఎం దాసిరి మంజుల, మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, వైస్ చైర్మన్ మొరిగాడి మాధవివెంకటేశ్, టీపీసీసీ ప్రధానకార్యదర్శి జనగామ ఉపేందర్‌రెడ్డి, మదర్‌డైరీ చైర్మన్ మధుసూదన్‌రెడ్డి, మున్సిపల్ కమిషన్ లక్ష్మి, శారద, పీడీ పూల నాగయ్య పాల్గొన్నారు.

## సంజీవరెడ్డికి ప్రభుత్వ మాజీ విప్ గొంగిడి సునీత నివాళి

తుర్కపల్లి, జనవరి 8 : మండల కేంద్రానికి చెందిన బోరెడ్డి సంతోశ్‌రెడ్డి తండ్రి సంజీవరెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. మండల కేంద్రంలో బుధవారం మృతుడు సంజీవరెడ్డి చిత్రపటానికి ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ఓదార్చారు. వారి వెంట పీఏసీఎస్ చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి, మాజీ ఎంపీపీ బోరెడ్డి రాంరెడ్డి, బొమ్మలరామారం బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బొలగొని వెంకటేశ్‌గౌడ్, కల్లూరి నరసింహారెడ్డి, పడాల చంద్రం, భాస్కర్‌నాయక్ తదితరులున్నారు.

## చేనేతల సమస్యల పరిష్కారానికి కృషి : ఎమ్మెల్యే కుంభం

భూదాన్‌పోచంపల్లి, జనవరి 8 : చేనేత కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. మండలంలోని గండి చెరువు శివారులో పోచంపల్లి చేనేత టై అండ్ డై సిల్క్ చీరల ఉత్పత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన 47వ వార్షికోత్సవ మహాసభలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. చేనేత రుణమాఫీకి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. పోచంపల్లి పెద్ద చెరువును మినీ ట్యాంక్‌బండ్‌గా తీర్చి దిద్దేందుకు గాను రూ.12 కోట్లు ప్రతిపాదించగా రూ.9.5 కోట్లు మంజూరైనట్లు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మిశ్రీనివాస్, టై అండ్ డై అసోసియేషన్ అధ్యక్షుడు భారత లవకుమార్, రాష్ట్ర చేనేత నాయకులు తడక యాదగిరి, గర్దాసు బాలయ్య, తడక వెంకటేశ్, మండల నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

## యువత ప్రతిభను వెలికి తీసేందుకే క్రీడా పోటీలు

- మాజీ ఎంపీటీసీ కవితావిద్యాసాగర్

సంస్థాన్ నారాయణపురం, జనవరి 8 : గ్రామీణ యువత ప్రతిభను వెలికితీసేందుకు క్రీడా పోటీలు ఎంతగానో దోహద పడుతాయని గుడిమల్కాపురం మాజీ ఎంపీటీసీ, వాలీబాల్ టోర్నమెంట్ స్పాన్సర్ శివరాత్రి కవితావిద్యాసాగర్ అన్నారు. మండల కేంద్రంలో ప్రతీ సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాది కూడా నిర్వహిస్తున్న ఎస్ఎన్‌పీఎల్ సీజన్ -2 వాలీబాల్ టోర్నమెంట్ పోస్టర్‌ను బుధవారం ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. ఈనెల 11 నుంచి 13వ తేదీ వరకు మునుగోడు నియోజకవర్గ స్థాయి వాలీబాల్ టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్నామని, క్రీడాకారులు అధికా స్థాయిలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు లారీ భిక్షం, ఆర్గనైజర్లు చంద్రశేఖర్, గిరిబాబు, చిలువేరు శంకర్, కొప్పు రామకష్ణ, శ్రీను, చిలువేరు మహిపాల్, సండా శ్రీకాంత్ పాల్గొన్నారు.



వాలీబాల్ టోర్నమెంట్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మాజీ ఎంపీటీసీ కవితావిద్యాసాగర్

## సహజ రంగుల అద్దకంలో శిక్షణ ఇవ్వాలని వినతి

భూదాన్‌పోచంపల్లి, జనవరి 8 : చేనేత కార్మికులకు కొత్త డిజైన్లు, సహజ రంగుల అద్దకంలో శిక్షణ ఇప్పించాలని కోరుతూ నాయకులు ఏలె భిక్షపతి, భోగ నరసింహ బుధవారం మండలంలోని జలాల్‌పూర్ గ్రామం స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థ చైర్మన్ కిశోర్‌రెడ్డికి బుధవారం వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో చేనేత కార్మికులు అధికంగా ఉన్నందున మార్కెట్‌కు అనుగుణంగా డిజైన్లు తయారు చేయడంలో కార్మికులకు శిక్షణ తరగతులను నిర్వహించాలని కోరారు.



రామనంద సంస్థ చైర్మన్ కిశోర్‌రెడ్డికి వినతిపత్రం అందిస్తున్న చేనేత నాయకులు భిక్షపతి, నరసింహ

## ఉపాధి నిధుల అవకతవకలపై విచారణ జరిపించాలని వినతి

గుండాల, జనవరి 8 : మండలంలోని సీతారాంపురం గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ వడ్లకొండ మల్లేశ్ ఉపాధి హామి నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డాడని ఆరోపిస్తూ గ్రామంలో జరిగిన పనులపై విచారణ జరిపించాలని అదే గ్రామానికి చెందిన మచ్చ భాస్కర్‌రెడ్డి బుధవారం సూపరింటెండెంట్ డపుకు మల్లయ్య, ఏపీఓ ఇమ్మాన్యుయేల్‌కు ఫిర్యాదు చేశారు. పనులకు వెళ్లని వారి పేర్లు నమోదు చేసి ఫీల్డ్ అసిస్టెంట్ మల్లేశ్ బిల్లులు డ్రా చేశాడని, సుమారు 30 నుంచి 40 లక్షల నిధులను దుర్వినియోగం చేశాడని వినతిలో పేర్కొన్నారు.



ఏపీఓ ఇమ్మాన్యుయేల్‌కు ఫిర్యాదు చేస్తున్న భాస్కర్ రెడ్డి

# గురుకులాల్లో 60 వేల సీట్ల భర్తీకి దరఖాస్తులు

- కలెక్టర్ హనుమంతరావు

భువనగిరి కలెక్టరేట్, జనవరి 8 : ప్రభుత్వ గురుకులాల్లో ప్రవేశాల కోసం విద్యార్థులు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని కలెక్టర్ హనుమంతరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2025-26 విద్యా సంవత్సరానికి గాను వివిధ గురుకులాల్లో ఆంగ్ల మాధ్యమంలో ప్రవేశాల కోసం ఎస్సీ, ఎస్టీ, బీసీ, జనరల్ కోటాలో 60 వేల సీట్ల భర్తీకి ఫిబ్రవరి 23న కామన్ ఎంట్రన్స్ టెస్ట్ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థులు https://tgcet.cgg.gov.in వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో ఫిబ్రవరి 1వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇందుకు గాను క్యాస్ట్, ఇన్‌కం, ఆధార్ కార్డు, బర్త్ సర్టిఫికెట్, ఫొటో అవసరమని తెలిపారు. వీటి జారీ కోసం కలెక్టరేట్‌లో ప్రత్యేక సహాయ కేంద్రం ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఈ కేంద్రం తెరిచి ఉంటుందని సూచించారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు, తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.



## శిక్షణ కోర్సులకు దరఖాస్తులు

భూదాన్‌పోచంపల్లి, జనవరి 8 : మండలంలోని జలాల్‌పూర్ గ్రామంలో గల స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థలో దీన్ దయాల్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్య యోజన (డీడీయూజీకేవై)ద్వారా నిర్వహించే ఉపాధి ఆధారిత సాంకేతిక కోర్సులకు ఆసక్తి గల అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు సంస్థ డైరెక్టర్ పీఎస్ఎస్ఆర్ లక్ష్మి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మూడున్నర నెలల కాల పరిమితితో బేసిక్ కంప్యూటర్స్, కంప్యూటర్ హార్డ్‌వేర్ అసిస్టెంట్ కోర్సులకు ఇంటర్, అకౌంట్స్ అసిస్టెంట్ ట్యాలీకి బీకామ్, ఆటో, టూవీలర్ సర్వీసింగ్, సెల్‌ఫోన్, ఎలక్ట్రానిక్ వస్తువుల రిపేర్, ఎలక్ట్రీషియన్ డొమెస్టిక్, సోలార్ సిస్టం ఇన్‌స్టాలేషన్ సర్వీస్‌కు పదో తరగతి అర్హత కలిగిన వారు అర్హులని పేర్కొన్నారు. ఒరిజినల్ సర్టిఫికెట్స్, ఒక సెట్ జిరాక్స్, ఫొటో, ఆధార్ కార్డ్, రేషన్ కార్డుతో ఈనెల 16న రామనంద తీర్థ సంస్థలో కౌన్సిలింగ్ కోసం హాజరు కావాలని సూచించారు. వివరాలకు 9133908000, 9133908111, 9133908222, 9948466111 నంబర్లను సంప్రదించాలని కోరారు.

## అభివృద్ధి పనులకు ప్రభుత్వ విప్ శంకుస్థాపన

ఆలేరురూరల్, జనవరి 8 : మండలంలోని పలు గ్రామాల్లో అభివృద్ధి నిర్మాణ పనులకు ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య బుధవారం శంకుస్థాపన చేశారు. కొలనుపాక గ్రామంలోని వాగులో చెక్‌డ్యాం నిర్మాణంతో పాటు గ్రామాల్లో మిగిలిపోయిన రోడ్లు, భవనాల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఐనాల చైతన్యమహేందర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ గంధమల్ల అశోక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు చినుకు కిష్టయ్య, మోతె మైసయ్య, నాయకులు గాదె సోమిరెడ్డి, గొట్టం విజేందర్‌రెడ్డి, దూసరి ఆంజనేయులు, దూసరి మురళిధర్‌గౌడ్, దూడల రమేశ్, తదితరులున్నారు.



బొలెరోను ఢీ కొట్టిన కారు

## రోడ్డు ప్రమాదంలో వలస కూలీలకు గాయాలు

భూదాన్‌పోచంపల్లి, జనవరి 8 : మండలంలోని జలాల్‌పూర్ గ్రామ సమీపంలో వలస కూలీలు ప్రయాణిస్తున్న బొలెరో వాహనాన్ని కారు ఢీ కొనడంతో ఆరుగురు కూలీలకు తీవ్ర గాయాలయ్యాయి. పోలీసుల వివరాలు.. రంగారెడ్డి జిల్లా హయత్‌నగర్ మండలం బండరావిరాల గ్రామానికి చెందిన 10 మంది వలస కూలీలు పని చేసేందుకు భూదాన్‌పోచంపల్లి మండలం జలాల్‌పూర్ గ్రామంలోని స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థకు బొలెరో వాహనంలో బయల్దేరారు. సంస్థ రెండో గేటు మూలమలుపు వద్దకు రాగానే బొలెరో వాహనాన్ని హైదరాబాద్ నుంచి పోచంపల్లికి అతివేగంగా వెళ్తున్న కారు వెనుక నుంచి ఢీ కొట్టింది. ఈ ఘటనలో కూలీలు గుండ్ల కమలమ్మ, బొద్దుల లక్ష్మి, ఓర్సు రజని, కాటమూని యాదమ్మ, గుండ్ల స్వరూప, దొరగంట్ల పారిజాతకు గాయాలయ్యాయి. వీరిని చికిత్స నిమిత్తం స్థానిక ప్రభుత్వ దవాఖానకు తరలించారు. బొలెరో డ్రైవర్ దొరగండ్ల బాలకృష్ణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కంచర్ల భాస్కర్‌రెడ్డి తెలిపారు.

## చౌటుప్పల్‌లో నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

చౌటుప్పల్, జనవరి 8 : పట్టణంలోని బంగారిగడ్డ మండల పరిధిలోని పీపల్‌పహాడ్, దండుమల్కాపురం గ్రామాల ఫీడర్లతోపాటు ఎల్లగిరి, తంగడపల్లి, ఆరెగూడెం ఇండస్ట్రియల్, నేలపట్ల అగ్రికల్చర్ ఫీడర్ పరధిలోని ప్రాంతాలకు గురువారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఏఈ రాజుల సతీశ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా గ్రామాల విద్యుత్ లైన్ల మరమ్మతులో భాగంగా ఉదయం 8.30 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపియనున్నట్లు పేర్కొన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

రామన్నపేట, జనవరి 8 : మండకేంద్రానికి చెందిన కొంపెల్లి విజయానంద, మండలంలోని లక్ష్మాపురం గ్రామానికి చెందిన గడ్డం స్వామికి మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే వీరేశం ఆదేశాల మేరకు బుధవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు వారి కుటుంబ సభ్యులకు అందించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



రాజాపేటలో మధ్యలోకి విరిగి ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభం

## ప్రమాదకరంగా విద్యుత్ స్తంభం

రాజాపేట, జనవరి 8 : మండల కేంద్రంలోని సబ్ స్టేషన్ సమీపంలో రైతు వేదిక రోడ్డులో విద్యుత్ స్తంభం విరిగిపోయి ప్రమాదకరంగా ఉంది. స్తంభం కింద విరిగి ఒక వైపునకు వంగి ఉండడంతో ఆ దారిన వచ్చి పోయే వారు ఎప్పుడు విరిగి మీద పడుతుందోనని భయపడుతున్నారు. విద్యుత్ అధికారులు వెంటనరే స్పందించి విరిగిన స్తంభాన్ని తొలగించి కొత్తది ఏర్పాటు చేయాలని మండల ప్రజలు కొరుతున్నారు.



వాలీబాల్‌లో ప్రథమ బహుమతి సాధించిన సుద్దాల జడ్పీహెచ్ఎస్ బాలికల టీమ్‌కు బహుమతి అందిస్తున్న డీఈఓ సత్యనారాయణ

## వాలీబాల్ పోటీల్లో సుద్దాల జడ్పీహెచ్ఎస్ విద్యార్థుల ప్రతిభ

గుండాల, జనవరి 8 : ఆరుట్ల కమలాదేవి రామచంద్రారెడ్డి స్మారకార్థం బుధవారం ఆలేరులో నిర్వహించిన క్రీడోత్సవాల్లో మండలంలోని సుద్దాల జడ్పీహెచ్ఎస్‌కు చెందిన విద్యార్థులు వాలీబాల్ క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చి ప్రథమ, ద్వితీయ బహుమతులను సాధించారు. గెలుపొందిన రెండు జట్లకు డీఈఓ కె.సత్యనారాయణ బహుమతులు, ప్రశంసా పత్రాలను అందించారు. పీడీ అమర్‌ను డీఈఓ, ఎంఈఓ అగ్గిరాములు అభినందించారు.



జిల్లా గ్రంథాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న గ్రంథాలయ సంస్థల చైర్మన్లు

## గ్రంథాలయంలో సర్వసభ్య సమావేశం

భువనగిరి అర్బన్, జనవరి 8: పట్టణంలోని జిల్లా గ్రంథాలయంలో బుధవారం సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ చైర్మన్ అవేజ్ చిస్తీ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని శాఖల గ్రంథాలయాల్లో ఎలాంటి సమస్యలున్నా త్వరలో పరిష్కారం చేస్తామన్నారు. ఈ సమావేశంలో గుండాల గ్రంథాలయ శాఖ నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన, వలిగొండ, తుర్కపల్లి శాఖల భవన నిర్మాణాలకు ఆమోదం, ఆలేరు, రామన్నపేట శాఖల భవన మరమ్మతులు, మౌలిక వసతుల కల్పనకు ఆమోదం తెలిపారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి సత్యనారాయణ, ఆయా శాఖల గ్రంథాలయాల చైర్మన్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల సర్వేపై సమీక్ష

ఆత్మకూరు(ఎం), జనవరి 8 : మండలంలోని అన్ని గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల కోసం నిర్వహించిన సర్వేపై బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ రాములు నాయక్ పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో నిర్వహించిన సర్వే తీరుపై ప్రజల నుంచి వచ్చిన స్పందనను అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో సూపరిండెంట్ లోకేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ రాములునాయక్



ఆత్మకూరు(ఎం) : పుల్లాయిగూడెంలో క్రీడాకారులకు జెర్సీ అందిస్తున్న నిర్వాహకుడు మల్లారెడ్డి

## జిల్లాస్థాయి క్రికెట్ పోటీలను విజయవంతం చేయాలి

ఆత్మకూరు(ఎం), జనవరి 8 : మండలంలోని పుల్లాయిగూడెంలో ఈనెల 10న తడిసిన విమలమ్మ జ్ఞాపకార్థం ఫ్రెండ్స్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న జిల్లాస్థాయి క్రికెట్ పోటీలను విజయవంతం చేయాలని నిర్వాహకుడు తడిసిన మల్లారెడ్డి అన్నారు. ఈ మేరకు బుధవారం క్రీడాకారులకు జెర్సీ అందించి మాట్లాడారు. యువకుల శారీరక దృఢత్వం, స్నేహపూర్వక వాతావరణం కోసం క్రీడలు ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. కార్యక్రమంలో మారుపాక అంజయ్య, నర్సింహ, గోపాల్, మహేశ్‌రెడ్డి పాల్గొన్నారు.



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పక్కన మంత్రి సీతక్క

## మహిళా సాధికారతే లక్ష్యం

- వీడియో కాన్ఫరెన్స్‌లో డిప్యూటీ సీఎం భట్టి

భువనగిరి కలెక్టరేట్, జనవరి 8 : మహిళా సాధికారతే లక్ష్యమని, ఇందుకోసం ప్రజా ప్రభుత్వం విధానపరమైన నిర్ణయం తీసుకుందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. స్వయం సహాయక సంఘాల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్‌లు ఏర్పాటు చేసి 1000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి ఇప్పటికే ఇంధన శాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖ ఒప్పందం కుదిరిన నేపథ్యంలో జిల్లాల వారీగా ప్రగతిని బుధవారం ఆయన ప్రజాభవన్‌లో మంత్రులు సీతక్క, కొండ సురేఖతో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళల ఆర్థిక సాధికారత కోసం కొత్త విద్యుత్ పాలసీ, ఇంధన, గ్రామీణ అభివృద్ధి శాఖల మధ్య గతేడాది నవంబర్ 19న కుదిరిన ఒప్పందాన్ని జిల్లా కలెక్టర్లు ఉపయోగించుకుని ముందుకు వెళ్లాలని సూచించారు. ఐదేండ్లలో సుమారు కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఈ క్రమంలో మహిళలకు పెద్ద ఎత్తున వడ్డీ లేని రుణాలు అందుబాటులోకి తెస్తున్నామని, వారు వివిధ వ్యాపారాలు చేసుకునేలా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసి వసతులు కల్పించాలని ఆదేశించారు. మహిళా సంఘాలు భూముల్లో సోలార్ ప్లాంట్‌లో ఏర్పాటుకు విద్యుత్ శాఖ రెడ్‌కో ద్వారా టెండర్లు ఆహ్వానించిందని, త్వరలో వాటిని ఖరారు చేస్తారని పేర్కొన్నారు.

ఈ నేపథ్యంలో సంఘాలను గుర్తించి నిర్ధారించడం, భూ సేకరణ, బ్యాంకుల నుంచి ఆర్థికసాయం వంటి పనులను గ్రామీణ అభివృద్ధి శాఖ, జిల్లా కలెక్టర్లు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఒక మెగావాటు ఉత్పత్తికి నాలుగు ఎకరాలు అవసరం ఉంటుందని, ప్రతి జిల్లాలో 150 ఎకరాలకు తగ్గకుండా రాష్ట్రవ్యాప్తంగా సుమారు 4 వేల ఎకరాలు సేకరించాల్సి ఉంటుందన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ హనుమంతరావు మాట్లడుతూ స్వయం సహాయక సంఘం సభ్యుల సహకారంతో దేవాలయ, ప్రభుత్వ భూముల్లో సోలార్ పవర్ ప్లాంటు ఏర్పాటుకు జిల్లాలోని మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలో గల బిజులాపురం వద్ద మత్స్యగిరి లక్ష్మీనరసింహ స్వామి ఆలయ భూమిలో సర్వే నంబర్ 452 , 453లో 15.33 ఎకరాల భూమిని గుర్తించినట్లు తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా అటవీ శాఖ అధికారి పద్మజ, ఎలక్ట్రిసిటీ ఎస్ఈ సుధీర్, డీఈ శ్రీనివాస చారి, అదనపు జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీనివాస్ పాల్గొన్నారు.



పీహెచ్‌సీలో రోగులతో మాట్లాడుతున్న జిల్లా వైద్యాధికారి మనోహర్

## వైద్యులు సేవా భావంతో మెలగాలి : డీఎంహెచ్ఓ

వలిగొండ, జనవరి 8 : వైద్యులు సేవా భావంతో రోగులకు వైద్య సేవలను అందించాలని జిల్లా వైద్యాధికారి మనోహర్ అన్నారు. మండలంలోని వేములకొండ పీహెచ్‌సీని బుధవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి మాట్లాడారు.

రోగులకు అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. రికార్డులతో పాటు ఫార్మసీలో మందుల నిల్వలను పరిశీలించి అన్నిరకాల వ్యాధులకు సరిపడా స్టాక్ ఉంచుకోవాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో వైద్యులు ప్రసిద్ధ, ఉమామహేశ్వరి, సిబ్బంది ప్రవీణ్‌రెడ్డి, సత్తయ్య, రమేశ్, ఏఎన్ఎం పాల్గొన్నారు.

## నిల్వ ఉన్న వ్యాక్సిన్ పరిశీలన

ఆత్మకూరు(ఎం), జనవరి 8 : మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో నిల్వ ఉన్న వ్యాక్సిన్‌ను జిల్లా టీకాకరణ అధికారి రామకృష్ణ బుధవారం పరిశీలించా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాక్సిన్ నిల్వ లు, కాల పరిమితి నిబంధనలు కోల్డ్‌చైన్ వ్యవస్థపై సమీక్షించారు. అనంతరం టీకా రికార్డులను తనిఖీ చేసి సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి వంశీకృష్ణ, సీహెచ్ఓ కరుణాకర్, సిబ్బంది సత్యనారాయణ పాల్గొన్నారు.



ఆరోగ్య కేంద్రంలో వ్యాక్సిన్‌ను పరిశీలిస్తున్న జిల్లా టీకాకరణ అధికారి రామకృష్ణ



డాక్టరేట్ అందుకుంటున్న చిప్పలపల్లి అవిలయ్య

## అడ్డగూడూరు మండల వాసికి డాక్టరేట్

అడ్డగూడూరు, జనవరి 8 : మండలంలోని డి.రేపాక గ్రామానికి చెందిన తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చిప్పలపల్లి అవిలయ్య 25 సంవత్సరాల నుంచి చేస్తున్న సమాజ సేవను గుర్తించి హైదరాబాద్‌లోని అబిడ్స్ గన్‌ఫౌండ్రీ వద్ద ఉన్న సూర్యలోక్ సింప్లిక్స్‌లో డేస్ప్రింగ్ థియోలాజికల్ యూనివర్సిటీ చైర్మన్ అండ్ డైరెక్టర్ డాక్టర్ ఎంవీ ప్రసాద్ బుధవారం డాక్టరేట్‌ను అందించారు. ఈ సందర్భంగా అవిలయ్య మాట్లాడుతూ ఈ డాక్టరేట్ తన బాధ్యతను మరింత పెంచిందన్నారు. కార్యక్రమంలో డాక్టర్ పి.అబ్దుల్ రహమాన్, పృథ్వీరాజ్, కర్రె సత్యారాయణ, పుష్పలత, మణి కిరణ్, అంజయ్య పాల్గొన్నారు.



బహుమతులను ప్రదానం చేస్తున్న ఎస్టీఓ పురుషోత్తంరెడ్డి

## విద్యార్థులు కష్టపడి చదవాలి : ఎస్టీఓ పురుషోత్తంరెడ్డి

రామన్నపేట, జనవరి 8 : విద్యార్థులు ఇష్టంతో కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదుగాలని ఎస్టీఓ పురుషోత్తంరెడ్డి, జూనియర్ కళాశాల ప్రిన్స్‌పాల్ బుంగ సంజీవ అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ పూర్తి సిలబస్‌తో నిర్వహించిన పరీక్షల్లో వివిధ గ్రూపులకు చెందిన విద్యార్థులు ప్రతిభ కనబర్చడంతో బుధవారం వారికి ఎస్టీఓ పురుషోత్తంరెడ్డి బహుమతులను ప్రదానం చేసి మాట్లాడారు. కార్యక్రమంలో అధ్యాపకులు ప్రసూనదేవి, పున్నారావు, వెంకట్‌రెడ్డి, నగేశ్, శ్రీకాంత్, కరుణనిర్మల, కవిత, ఉమారాణి, శ్రవణ్ పాల్గొన్నారు.